

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY





సంపుటి 10 | సంచిక 263 | కర్నూలు | శుక్రవారం అక్టోబర్ 24 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

## ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు జారీ



అమరావతి, అక్టోబర్23(శ్రీచక్ర) : రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# మలేసియాలో ట్రంప్ మోదీ భేటీ లేనట్లే..

## ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొననున్న ప్రధాని



మలేసియాలో ఈ నెల ఆసియాన్ సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో వర్చువల్ గా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆసియాన్-భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతో పాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడం తో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది.

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

## బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



విజయనగరం,అక్టోబర్23(శ్రీచక్ర) :బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

# బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన

## అబుదాబిలో పలువురు

## పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ

అమరావతి,అక్టోబర్23(శ్రీచక్ర) : రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం చైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ




జరగనుంది. అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు


## ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

అమరావతి, అక్టోబర్23 (శ్రీచక్ర) హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం



చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు.

# నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి, అక్టోబర్ 23(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. ఇందుకోసం నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డి.డి.ఓ.) కార్యాల యాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈరోజు ( గురువారం) మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూ నిట్లు చేయడం ద్వారా గ్రామీణ ులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుసున్నామని పవన్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోనం, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి, పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.



# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు.. వైసీపీపై రఘురామ సెటైర్లు

విశాఖపట్నం, అక్టోబరు23(శ్రీచక్ర): విశాఖపట్నానికి డేటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డేటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ. ఇవాళ(గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ. జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్ల సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.



# సంపాదకీయం

## డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్దిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి.

## ప్రభుత్వ పథకాలు సమర్ధ వంతంగా అమలు చేసేందుకు స్పెషల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు:జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి



కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): జిల్లాలో ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి నిలయాలు, మహిళా సంక్షేమ శాఖ, శానిటేషన్ ల నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన స్పెషల్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల నిరంతర పర్యవేక్షణకు, సంబంధిత విభాగాల పథకాల అమలులో ఫిర్యాదులను స్వీకరించి, వాటి సత్వర పరిష్కారం కోసం కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశామని, ఇందు కోసం సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. సీఈఓ సెట్కూరు డా.కె.వేణుగోపాల్ ను ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్ కు నోడల్ అధికారిగా నియమించామన్నారు. కంట్రోల్ రూం లో విధులు కేటాయించిన సిబ్బందికి శుక్రవారం మధ్యాహ్నం, శనివారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. కంట్రోల్ రూమ్ సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.. సిబ్బంది అంకిత భావం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, శానిటేషన్ ల కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ద్వారా సంప్రదించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కర్నూలు నగరానికి తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### సుంకేసుల డ్యాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి







కర్నూలు ,అక్టోబర్ 23 (శ్రీచక్ర): కర్నూలు నగరానికి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సుంకేసుల డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డ్యాం నీటి నిల్వ సామర్థ్యం, గేట్ల నిర్వహణ, ఇన్ఫ్లో, అవుట్ఫ్లో వివరాలను ఇరిగేషన్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో కర్నూలు నగరానికి త్రాగునీటి కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యాం కు ఏవైనా మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వానికి పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ వివరాలను తమకు తెలపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.×మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్జిల్లా కలెక్టర్ కు మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు..స్టోరేజ్ సామర్థ్యం,.ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టోరేజ్ సామర్థ్యం 0.15 టీఎంసీగా ఉందని, 1998 సంవత్సరంలో నిర్మించబడిందని తెలిపారు. గతంలో ఈ ట్యాంక్ ద్వారా కర్నూలు నగరానికి దాదాపు నాలుగు నెలలపాటు తాగునీరు సరఫరా చేసేవారని, అయితే ప్రస్తుతం నగర జనాభా 6.18 లక్షలకు పెరగడంతో, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిల్వతో ఒక నెల వరకు మాత్రమే తాగునీరు సరఫరా చేయగలమని చెప్పారు. అధికారులు ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపడానికి సుంకేసుల డ్యామ్ తో పాటు గాజులదిన్నె డ్యామ్ నుండి కూడా నీటిని నిల్వ చేసుకునే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ముందస్తు ప్రణాళికతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కొనసాగించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హెచ్.ఎన్.ఎస్.ఎస్. ఎస్. ఎస్ ఈ పాండురంగయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, తహశీల్దార్ (అర్బన్) రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర "పై వ్యాసరచన పోటీలు

**× పాఠశాలలు, విద్యా సంస్థలలో వ్యాసరచన పోటీలు , అవగాహన సదస్సులు**

**పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టిన పోలీసులు**





కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఈరోజు వివిధ పాఠశాలలలో వ్యాసరచన పోటీలు , అవగాహన సదస్సులు నిర్వహించారు. అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలోని పలు విద్యా సంస్థలలో, పాఠశాలలో "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పోలీసులు అహర్నిశలు శ్రమిస్తూ సంఘ విద్రోహ శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు త్యాగం చేస్తుండటం జరుగుతోందన్నారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన చేసుకోవడం, గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్దులలో ఉన్న ప్రతిభను వెలికితీయటం, పోలీసు శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం మరియు పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలని త్యాగం చేసి అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అమరవీరుల త్యాగ నిరతిని ఎన్నడూ మరువలేము అని కొనియాడుతూ వారికి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు పలికారు.

## ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, అక్టోబర్ 23 (శ్రీ చక్ర): నగరంలోని కలెక్టరేట్ లోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఆనంద నిలయం హాస్టల్స్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాయమూర్తి హాస్టల్స్ లోని సౌకర్యాలు, ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొన్నారు. పిల్లల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అధిక వర్షాల కారణంగా హాస్టల్లో పిల్లలు త్రాగునీరు పరిశుభ్రంగా ఉండాలని, అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విధ్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కోరువారు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్-15100 ఉపయోగించుకోవలసింది గా కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, బి సి, యస్ సి, ఆనంద నిలయం హాస్టల్స్ వార్డెన్స్ సులోచన, శైలజ, రజని పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకున్న జనసేన ఇంచార్జ్ బి .లక్ష్మన్న



మంత్రాలయం , అక్టోబర్ 23,(శ్రీచక్ర) : కౌతాళం మండలం, శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ,లక్ష్మీనరసింహ స్వామిని రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ అధ్యక్షులు , మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బి. లక్ష్మన్న కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకు న్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్నఆయనకుఅర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉరుకుంద ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. వారికి ఆలయ అర్చకులు శేష వస్త్రము కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు


## జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో ఎస్ఎంకేవి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



మంత్రాలయం , అక్టోబర్ 23,(శ్రీచక్ర) : కర్నూల్ లో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ , హాకీ పోటీలలో మంత్రాలయం మండల పరిధిలోని విద్యానగర్ లోని ఎస్ఎంకెవి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురువారం సత్తా చాటారు. అండర్ 17 బాస్కెట్ బాల్ లో శ్రీవాణి , అండర్ 14 బాస్కెట్ బాల్ లో జానకి, అండర్ 17 హాకీలో వాసంతి లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు పేర్కొన్నారువిద్యార్థులకు ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్, కవిరాజు, జగదీష్ వీరేష్ ,రాజశేఖర్ లు అభినందనలు తెలిపారు

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

మంత్రాలయం, అక్టోబర్ 23,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో కూచిపూడి భరతనాట్యం నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. గురువారం బెంగళూరుకు చెందిన నృత్య దిశా ట్రస్ట్ ఆర్గనైజర్ డాక్టర్ దర్శిని మంజునాథ్ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం, సాంప్రదాయక నృత్యాలను నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి, రాఘవేంద్ర స్వామి పాటలతో భక్తులను మైమరిపించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ కళాకారులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): నగర ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాధికారులు నమోదు చేసుకుని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎంఈలు శేషసాయి, మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిసి వెంకటరమణ, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, వాజిద్, మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.×ప్రజల నుంచి వచ్చిన కొన్ని ఫిర్యాదులు1. టెలికం నగర్: రహదారుల మరమ్మతులు చేపట్టాలని శాంతి కుమారి అభ్యర్థించారు.2. స్పీకర్ సెక్షన్ కాలనీ: పిచ్చి మొక్కలు, వీధిదీపాల సమస్యలపై ఉప్పరి రవి ఫిర్యాదు చేశారు. 3. రాజ భోజనం హోటల్ పరిసరాలు: సిసి రోడ్ నిర్మించాలని హేమలత సుబ్రహ్మణ్యం కోరారు. 4. జయరాం నగర్: సిసి రహదారి నిర్మించాలని లీలా మోహన్ వినతిపత్రం సమర్పించారు. 5. ప్రకాశ్ నగర్: కుక్కల బెడదపై అర్సియా భాను ఫిర్యాదు చేశారు.

## భూమాత రక్షణ కార్యక్రమం ద్వారా మిశ్రమ పంటల సాగు విధానం, ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): భూమాత రక్షణ కార్యక్రమం ద్వారా మిశ్రమ పంటల సాగు విధానం, ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారు లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ భూమాత రక్షణ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ పద్ధతులు భూమి ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం భూమాత రక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు..ఈ కార్యక్రమం ద్వారా ఎరువుల వినియోగం, పంటల సాగు విధానం తదితర అంశాలపై అవగాహన కలిగించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకోసం షెడ్యూల్ ను రూపొందించుకుని అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రసాయన ఎరువుల వినియోగం ఎక్కువగా ఉన్న కనీసం 100 గ్రామపంచాయతీలను గుర్తించి, ఆ గ్రామాల్లో రసాయన ఎరువులను ఎక్కువగా వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎరువుల దుర్వినియోగం, అక్రమ తరలింపు పై గట్టి నిఘా ఉంచి, అందుకనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. సబ్ డివిజనల్ స్థాయి, గ్రామపంచాయతీ స్థాయిలో భూమాత రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ఎరువుల వినియోగం తగ్గించేలా మార్గ నిర్దేశనం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే మిశ్రమ పంటల సాగు విధానంపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించడం వల్ల రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని, నేల వనరులు సమర్థవంతంగా వినియోగించబడతాయని కలెక్టర్ తెలిపారు.. వీటితోపాటు నాణ్యమైన విత్తన రకాలు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయం లో సాంకేతికత ఉపయోగం తదితర అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి జడ్పీ సీఈవో నాసర రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ప్రకృతి వ్యవసాయం డిపిఎం మాధురి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి

## త్రాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించండి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , అక్టోబర్ 23 (శ్రీచక్ర): జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే చర్యలు తీసుకోవాలని, అలాగే వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, హెచ్ ఎన్ ఎస్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... డిసెంబర్ 15 తేదీ తరువాత నుండి తుంగభద్ర డ్యాం గేట్ల కు మరమ్మత్తు పనులు నిర్వహించే అవకాశం ఉన్నందున జిల్లాకు కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 35 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు మరియు 67 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను వెంటనే నీటితో నింపే చర్యలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటి ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏ సమయానికి నింపే చర్యలు పూర్తి అవుతాయి అన్న వివరాలతో నివేదిక ఇవ్వాలన్నారు.. ప్రస్తుతం తుంగభద్ర డ్యాం నుండి నీటి సరఫరా జరుగుతూ ఉన్నందువల్ల కర్నూలు, గూడూరు, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలకు త్రాగునీటి సమస్య ఉండదని ఇరిగేషన్ ఎస్ఈ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కర్నూలు జిల్లాకు కేటాయించిన






నీటిలో డిసెంబర్ మాసం నుండి డ్యామ్ ద్వారా రావలసిన 5 టీఎంసీలు నీరు, ఎల్. ఎల్.సి ద్వారా రావలసిన 5 టీఎంసీల నీటిని మన జిల్లా అవసరం మేరకు డ్యామ్ గేట్ల రిపేరీ సమయంలో రెండు విడతలుగా మొత్తం 10 టీఎంసీల నీటిని విడుదల చేయించుకోవలసిన అవసరం ఉంటుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ నీటిని జిల్లా పశ్చిమ ప్రాంతానికి వినియోగించుకునే వెసులుబాటు ,అవసరం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు ,గూడూరు ,ఎమ్మిగనూరు ,ఆదోని మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారి నీటి అవసరాలు గురించి ఆరా తీశారు. ఆదోని మున్సిపాలిటీకి తుంగభద్ర నీటిని సరఫరా చేసేందుకు వీలుగా ఆదోని ఎస్ఎస్ ట్యాంకు కు జరుగుతున్న మరమ్మతులను వేగంగా పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తుంగభద్ర డ్యాం మరమ్మతుల సమయంలో నీటి విడుదలకు తీసుకొనవలసిన చర్యలపై రాష్ట్ర స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ ద్వారా లేఖ తయారు చేసి పంపే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలాఖరు వరకు జిల్లా కు సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా తీసుకొనవలసిన చర్యలపై సమగ్ర నివేదికల ను సమర్పించవలసిందిగా ఎస్ఈ లను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ , డ్వామా పిడి వెంకటరమణయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , డిపిఓ భాస్కర్ , మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్ కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.


# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లద్వారా రుచికరమైన ఆహారాన్ని అందించాలి


## అధికారులు ప్రతిరోజు క్యాంటీన్ లను తనిఖీ చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు , అక్టోబర్23 (శ్రీచక్ర): ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో టిఫిన్, భోజన నిర్వహణ గురించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరిస్తోందని, లోపాలు లేకుండా చూడాలని, అన్న క్యాంటీన్ ల ద్వారా నాణ్యమైన భోజనం తో పాటు పరిశుభ్రత పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అన్న క్యాంటీన్లను తనిఖీ చేసి భోజన నాణ్యతను తనిఖీ చేస్తున్నారా లేదా? మున్సిపల్ కమిషనర్ ల తో ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ లు మాట్లాడుతూ ప్రతిరోజు అన్న క్యాంటీన్ తనిఖీ చేసి నాణ్యతను పరిశీలిస్తున్నామని తెలిపారు . ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో వచ్చిన కొన్ని లోపాలపై స్పందిస్తూ.. శానిటేషన్ లోపాలున్న చోట్ల తక్షణం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని అన్న క్యాంటీన్ లు శుభ్రత, ఆహార నాణ్యత, రుచిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం ఇస్కాన్ వారి హరే కృష్ణ మిషన్ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలు అన్న క్యాంటీన్ భోజనంపై తమ అభిప్రాయాలను ప్రత్యక్షంగా మరియు ఐవీఆర్ఎస్ వ్యవస్థ ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. జనాభిప్రాయాల ప్రకారం సాంబారు చిక్కగా లేకపోవడం, కొద్దిగా కారంగా ఉంటే రుచికరంగా ఉంటుందని, కూరల్లో కాయగూరలు తక్కువగా ఉన్నాయని, భోజనం సరిపోయేంత పరిమాణంలో అందించాలని సూచనలు వచ్చినట్లు వివరించారు.. ఈ అంశాలపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఇస్కాన్ హరే కృష్ణ మిషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

## ఆలూరులో ఈనెల 28నుండి ధార్మిక కార్యక్రమాలు






ఆలూరు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం నుండి 31వ తేదీ శుక్రవారం వరకు ఆలూరు పట్టణములో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరము నందు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీమాన్ కీర్తిరాజదాస్ స్వామి గారిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహానికి పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక షిరిడీ సాయిబాబా సేవా భక్తబృందం ఆవిష్కరించారు.

## కర్నూలును స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించండి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): కర్నూలును స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు స్మార్ట్ సిటీ కి సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన పనులపై జాయింట్ కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, నీటి సరఫరా వ్యవస్థ, పార్కుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి పూర్తి వివరాలతో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతరత్రా ఏ విధంగా నిధులను వినియోగించుకోవచ్చో కూడా ఈ యాక్షన్ ప్లాన్ లో పొందుపరచాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎస్ ఈ శేష సాయి, ఇతర సిబ్బంది, నేషనల్ హైవే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాల ఆకస్మిక తనిఖీ

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



కర్నూలు, అక్టోబర్ 23 (శ్రీచక్ర): నగరంలోని కల్లూరు ప్రాంతంలోని 84, 85వ వార్డు సచివాలయాలను గురువారం నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. ముందుగా సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. సమయపాలన, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్న తీరుపై ఆరా తీశారు. అనంతరం, సిబ్బంది తమ విధుల నిమిత్తం బయటకు వెళ్లిన వివరాలను నమోదు చేసే మూవ్‌మెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రిజిస్టర్‌లో వివరాలు స్పష్టంగా, సరిగ్గా నమోదు చేశారో లేదో తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మరింత పారదర్శకత, అప్‌డేట్ ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. తరువాత, సచివాలయాలకు అందిన వివిధ ఫిర్యాదుల పురోగతిపై మేనేజర్ ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా, 'పీజిఆర్‌యస్'లో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తున్నారా, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు సేవల (జనన/మరణ సేవలు, ఇంటి పన్నులు, ఇతర సర్వీసులు) అందించడంలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి, సంతృప్తికరమైన స్పందన లేని చోట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ యన్.చిన్నరాముడు మాట్లాడుతూ, సచివాలయాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారికి ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్హులందరికీ సంక్షేమ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, సేవల్లో జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా సచివాలయ సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని - కమిషనర్ కు వినతి పత్రం అందజేత,



ఎమ్మిగనూరు, అక్టోబర్, 23 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమిషనర్ కు సమర్పించారు. మున్సిపల్ కార్మిక సమస్యలు విధుల్లో ఆకస్మికంగా మరణించిన వ్యక్తి కుటుంబానికి వారి కుటుంబంలోనే ఒకరిని మున్సిపల్ కార్మికునిగా చేర్పించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మునిసిపల్ కార్మికులు రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులనే విధుల్లో చేర్పించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికులకు 12వ పిఆర్సి క్రింద రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్యాంతర భృతిని 30 శాతానికి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## నేషనల్ యాంటీ కరప్షన్ ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జిగా మాదుగుండు ఈరన్న రాజీనామా,



ఎమ్మిగనూరు, అక్టోబర్, 23 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ గా ఉన్న మాదిగుండు ఈరన్న రాజీనామా చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియాలో రాజకీయాలు జోక్యం వల్ల బ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదనతో ఆయన రాజీనామా చేసినట్లు తెలిపారు. దీనిలో వ్యక్తిత్వం ముఖ్యం కాదని, బురదజల్లే వారికి పదవులు ఇవ్వడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. ఇలాంటి చౌకబారు మాటలతో తనను బెదిరించలేరని ఆయన తెలిపారు. నాకు సహకరించినటువంటి మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మనం చేసినటువంటి మంచి ఈరోజు కాకపోయినా రేపు తెలుస్తుందని వచ్చే వారికి పదవులు ఇవ్వడం సిగ్గుచేటు అని తెలిపారు.తన రాజీనామాను కూడా జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్లాజీకి పంపినట్లు తెలిపారు.

## పరవాడ మండలంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి...



పరవాడ, అక్టోబర్ 23(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో తేదీ 21న రాత్రి 9 గంటల సమయంలో పరవాడ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో పేకాట శిబిరంపై పోలీసులు దాడి...డి. ఎస్. పి విష్ణు స్వరూప్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు పరవాడ సిఐ మల్లికార్జునరావు నేతృత్వంలో మండలంలోని నక్కవానిపాలెం గ్రామ శివారులో పేకాట శిబిరం పై దాడి చేసిననట్టు తెలియజేశారు.ఈ దాడిలో అగనంపూడి డొంకాడ కాలనీ కి చెందిన జెర్రిపోతుల శివ అనే నిర్వాహకుడితో పాటు 11 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 19.20 లక్షల నగదు, 17 మొబైల్ ఫోన్లు, రెండు బైకులు,1 కారు, 10 కొత్త పేక కట్టలు, 2 చార్జింగ్ లైట్లు, 2 టార్పాలిన్లు 1 ఒక బ్యాగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు..అదుపులోకి తీసుకున్న వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ మరియు భారతీయ న్యాయ సంహిత చట్టాల ప్రకారము కేసు నవెూదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతుందని డీఎస్పీ.విష్ణు సరూప్ మీడియాకు తెలిపారు. పేకాట, జూదం, గేమింగ్ లాంటి కార్యకలాపాలు చట్టరిత్య నేరమని, ఇలాంటి వాటిలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని డీఎస్పీ.విష్ణు సరూప్.సిఐ మల్లికార్జునరావు హెచ్చరించారు.

## నేడు, రేపు కె.గంగవరంలో మెగా ఉచిత వైద్య శిబిరం:కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్





రామచంద్రపురం, అక్టోబర్ 23( శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె గంగవరం మండలం గంగవరంలో ఈనెల 24,25 తేదీల్లో రెండు రోజులు పాటు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం తెలిపింది. కె. గంగవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరం పైప్ లైన్(న్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ త్రి హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు ఆధ్వర్యంలో జరగనుంది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారు. బి పి, షుగర్, ఇ ఎన్ టి, మెడ,తల వైద్య పరీక్షలు, స్త్రీ వ్యాధుల నిపుణులు, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము ఆరోగ్యం, బిఎసి శిక్షణ, పురుషులకు ప్రొస్టేట్ ఇతర ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచిత కళ్ళజోళ్ళు, దంత పరీక్షలు, గమ్ వ్యాధుల అవగాహన, ఫిజియోథెరపీ నొప్పులు తదితర సేవలు అందిస్తారు. అలాగే ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు సి బి సి, ఆర్ బి సి, బ్లడ్ గ్రూప్, ఈసీజీ, డిజిటల్ ఎక్సరే, కళ్ళజోడులు పంపిణీ, మందులు ఉచితంగా అందిస్తారు. అదేవిధంగా బీపీ, షుగర్, ఊబకాయం, క్యాన్సర్, మహిళ,బాలల ఆరోగ్యం తదితర వ్యాధులుపై అవగాహన కల్పిస్తారు. పూర్తిస్థాయి వైద్య పరికరాలు, మొబైల్ హాస్పిటల్ వాహనంతో సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కె గంగవరం, సత్యవాడ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సుభాష్ కార్యాలయం ఈసందర్భంగా పేర్కొంది.

## సొసైటీకి అప్పలరాజు సేవలు మరువలేం

### సొసైటీ చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు


### ఘనంగా పెనుమళ్ళ సొసైటీ సిఇఒ పదవి విరమణ





కాజులూరు, అక్టోబర్ 23( శ్రీచక్ర)పెనుమళ్ళ సొసైటీ సీఈఓ గా అప్పలరాజు సొసైటీకి చేసిన ఎనలేని సేవలుకు రైతులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు మన్ననలు పొందారని పెనుమళ్ళ సొసైటీ చైర్పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈమేరకు గురువారం కాజులూరు మండలం పెనుమళ్ళలో పెనుమళ్ళ ప్రాథమిక సహకార సంఘం సీఈఓ గా సుదీర్ఘ కాలం పనిచేసినగుమ్మడి అప్పలరాజు పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం వందలాది మంది నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ ఛైర్ పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పలరాజు తన వృత్తి పట్ల బాధ్యతగా గత 1993 నుండి 2024 వరకూ సొసైటీకి 31 సంవత్సరాల పాటు సూదీర్గ సేవలంచారని గుర్తుచేసారు.విదినిర్వాహణలో అప్పలరాజు రైతులకు సకాలంలో ఋణాలు మంజూరు చేయడంతోపాటు , ఇన్స్యూరెన్స్ వంటి కార్యక్రమాలు సకాలంలో నిబద్దతతో చేసి ఆయన రైతులకు సేవలు అందించాని , సొసైటీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి సేవలను ఈసందర్భంగా కొనియాడారు.అలాగే సేవా దృక్పథంతో తనవంతుగా పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం, బుక్స్,పెన్నలు,వంటి సేసిన సహాయాలు ఈసందర్భంగా గుర్తు చేశారు.ఈసంర్భంగా అప్పలరాజుని శాలువాలతో కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్చం సీల్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సొసైటీ పర్సన్స్ కోన సుబ్రహ్మణ్యం, భోక్కా అప్పన్న,సొసైటీ మాజీ అధ్యక్షులు బాలకృష్ణంరాజు , సలాది సత్యనారాయణ, సిరిపురం డిసి అధ్యక్షులు వేపకాయల నారాయణ రావు,వనుం వీరబ్రహ్మం , గొల్లపాలెం డిసిసిబి బ్యాంకు పరిధిలో గల సొసైటీ సిఇఒ లు , బ్యాంకు సిబ్బంది,అంద్రంగి,పెనుమళ్ళ,అయిత పూడి,తనుమళ్ళ గ్రామాల రైతులు, తదితర గ్రామాల్లో ప్రజలు భారీఎత్తున తరలివచ్చి పాల్గోన్నారు .

## అను కంటి ఆసుపత్రిలో వెయ్యి కంటి ఆపరేషన్లు పూర్తి పలువురు ప్రముఖులు అభినందనలు





రామచంద్రపురం , అక్టోబర్ 23( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో సూర్య మాక్స్ థియేటర్ వెనుక బ్యాంకు ఆఫ్ బరోడా వద్ద అను కంటి ఆసుపత్రి నందు ఇప్పటివరకూ వెయి ఆపరేషన్లు విజయవంతగా పూర్తి చేసి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.గురువిరం 8 కాటరక్ట్ (కంటిలో శుక్లం )ఆపరేషన్ లు డాక్టర్ గిరి అనుపమ చేసారు.దీంతో అను కంటి ఆసుపత్రి నందు మొదలు పెట్టి ననాటి నుండి నేటికి 1000 ఆపరేషన్లు పూర్తి చేసి100 శాతం విజయవంతం గా ఆపరేషన్స్ పూర్తి చేసి నట్లు సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ , సూర్య గ్లోబల్ కార్డియాలాజిస్ట్ మునిసిపల్ కౌన్సిలర్ కొండేపూడి సూర్యకుమారి సురేష్ ప్రముఖ వ్యాపారవేత్త గుణ్ణం రామకృష్ణ ,హాస్పిటల్ స్టాప్ డాక్టర్ అనుపమ కు అభినందనలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలియజేశారు.ఈ హాస్పిటల్ నందు ఎంతో మందికి రాబోయే రోజుల్లో పలు నేత్ర సమస్యతో ఇబ్బంది పడే వారికీ సేవ దృక్పథంతో సేవే నా వృత్తి దర్మం గా చేస్తానని అని డాక్టర్ అనుపమ ఈసందర్భంగా పేర్కొన్నారు.

## ఆరోగ్యశ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్



పరవాడ, అక్టోబర్ 23(శ్రీ చక్ర):ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు సెప్టెంబర్ 24 నుండి ఓపి అక్టోబర్ 10 నుండి ఎమర్జెన్సీ సేవలు అన్ని బంద్ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పరవాడలో సిఐటియు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నెట్వర్క్ ఆసుపత్రిలో ఆరోగ్య సేవలు బంద్ కావడంతో పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అత్యవసర సేవలు కూడా బంద్ కావడంతో రోగులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు బకాయి పెట్టిందన్నారు. యాక్సిడెంట్ కేసులు, గర్భిణీలు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం పేదలకు అందని దక్షగా మారుతుందని అన్నారు.ప్రైవేటీకరణ విధానాలను ఇప్పటికైనా మానుకోవాలని ప్రభుత్వాన్ని గనిశెట్టి హెచ్చరించారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య సేవలను మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోనే నడిపించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కర్రీ పోతి నాయుడు, పి చిన్నారావు, దూళి దేముడు, వై వెంకటరమణ, ఎస్.అప్పలరాజు, కొల్లు రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అదనపు కౌంటర్లు ఏర్పాటు.

### కరూర్, చైతన్య గోదావరి బ్యాంకులు మూడు కంప్యూటర్ సిస్టమ్ విరాళం



రామచంద్రపురం, అక్టోబర్ 23( శ్రీ చక్ర )ద్రాక్షారామంలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీభీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌక ర్యార్థం రెండు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి అల్లు దుర్గాభవాని పేర్కొన్నారు . ఈమేరకు గురువారం విషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ అధనపు కౌంటర్లకు ద్రాక్షారామంలో గల కరూర్ వైశ్యా బ్యాంక్ రెండు కంప్యూటర్ సిస్టమ్స్, కె.గంగవరం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు తరపున మరో ఒక కంప్యూటర్ సిస్టం విరాళంగా అందజేసినట్లు అమే పేర్కొన్నారు..

## అచ్చుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి:ఎమ్మెల్యే సుందరపు



అచ్చుతాపురం, అక్టోబర్ 23(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణంపై ఆర్డీవోతో పాటుగా సంభందిత ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆర్డీవో అయేషా తో అన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనులపై ఆరా తీశారు. తదుపరి సమావేశానికి డిజిటల్ గా రోడ్డు నిర్మాణ పనులు,మొత్తం రోడ్డు ఏ విధంగా ఉ ండబోతోందనేది చూపించే విధంగా టెక్నాలజీని ఉ పయోగించి తయారుచేయాలని సూచించారు.రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందిం చిన పనులపై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అండగా పోలవరం మాజీ శాసనసభ్యులు






జీలుగుమిల్లి సెప్టెంబర్ 23 (శ్రీ చక్ర)పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం పోలవరం నిర్వాసితులకు సమస్యలు సృష్టిస్తున్న కొంతమంది దళారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు శ్రీ తెల్లం బాలరాజు అన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ప్రభుత్వం వారికి కల్పించిన ఏవైతే భూములు ఉన్నాయో అవి పోలవరం ప్రాజెక్టు కోసం సమస్తం త్యాగం చేసిన నిర్వాసిత గిరిజనులు భూములను సుమారు 250 ఎకరాలు వారికి అప్పగించి ఎటువంటి అక్రమార్కుల చేతిలో బానిసత్వం కాకుండా నిర్వాసితులకు న్యాయం జరిగేలా చేశాను అని తెలియజేశారు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కి అక్రమాలకు ఒడిగడుతున్నారు అని ఎవరైతే అక్రమార్కులు ఉన్నారు వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్వాసిత గిరిజనులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అధికారులను హెచ్చరిస్తూ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్సై గారికి ఫోన్లో సంభాషించి వారి సమస్యను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో కొరుటూరు సర్పంచ్ గోపాల్ రెడ్డి ఎంపీటీసీ పెంటమ్మ . కసికే రాజు. సోమరాజు. మూలం కామరాజు. సాంబ. టేకూరురాంబాబు. వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి వ్యాన్ డ్రైవర్ మృతి






కోటవురట్ల, అక్టోబర్ 23(శ్రీ చక్ర):డ్రైవర్ మోటేపల్లి గీత కృష్ణ సన్నాఫ్ శివయ్య గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో పొందూరు గ్రామం శివారు 73 హిల్స్ సైట్ నుండి తన యొక్క వ్యాన్ లో ఎలక్ట్రికల్ సామాన్లు తీసుకురావడానికి పొందూరు జంక్షన్కు వెళ్లుచుండగా మార్గం మధ్యలో అనగా సుమారు 12 గంటల సమయంలో 73 హిల్స్ సైట్స్ కి దగ్గరలో వచ్చేసరికి డ్రైవర్ తన వ్యానును ఆ జాగ్రత్తగా నడిపి కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఉన్న కరెంట్ స్తంభంను ఢీకొట్టుగా కరెంటు వైర్ తెగిపోయి వ్యాన్ పై పడటం వల్ల కరెంట్ షాక్ తగిలి డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయినట్లు కోటవురట్ల ఎస్సై రమేష్ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి యలమంచిలి వైన్ షాప్ లో 20వేలు చోరీ

యలమంచిలి, అక్టోబర్ 23(శ్రీ చక్ర ): 22.10.2025 న రాత్రి, ఎలమంచిలి ఆర్టీసీ బస్టాండ్ కి ఎదురుగా ఉన్న ఎస్.కే.ఎమ్. ఎల్ వైన్ షాప్ నందు గుర్తుతెలియని వ్యక్తి షాప్ పై నుండి షాప్ లోకి ప్రవేశించి, షాప్ లో సీసీటీవీ కెమెరాలు వైర్లు కట్ చేసి, షాప్ లో ఉన్నటువంటి 20 వేల రూపాయలను దొంగలించి పట్టుకువెళ్లిపోయినట్లు షాపులో పనిచేస్తున్న సూపర్వైజర్ భీమశెట్టి కేశవరావు నాయుడు తండ్రి వెంకటరెడ్డి నాయుడు ఇచ్చినటువంటి ఫిర్యాదుపై ఎలమంచిలి టౌన్ ఎస్సై సావిత్రి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు చెప్పారు.



## పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్వచ్ఛోత్సవ్ నిర్వహణ





తిరుపతి,అక్టోబర్ 23(శ్రీచక్ర): మహిళలు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో నాయకత్వ పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేశ్ చంద్ర పిలుపునిచ్చారు.శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మరియు సీబీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛోత్సవ్?2025" కార్యక్రమంలో ఆయన విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.రమేశ్ చంద్ర మాట్లాడుతూ,స్వచ్ఛత హీ సేవా 2.0 కార్యక్రమంలో మహిళలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇందువల్ల శానిటేషన్ కార్యక్రమాలు మరింత ఫలప్రదంగా సాగడమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో, ఘన వ్యర్థాల ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలు లభించడంలో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.స్వచ్ఛత హీ సేవా 2025 దేశంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల భద్రత, పరిశుభ్రత మరియు శానిటరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు.2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని రమేశ్ చంద్ర పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ శక్తి, స్వస్థ నారీ శశక్త పరివార్ వంటి పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు స్వచ్ఛ భారత్ అభియాన్ తో అనుసంధానమై, దేశంలోని మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆయన వివరించారు. గత దశాబ్ద కాలంలో స్వచ్ఛ భారత్ అమలుతో దేశంలో పారిశుధ్య మౌలిక సదుపాయాలు, మహిళల భద్రత, పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడ్డాయని ఆయన అన్నారు.శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఐ.వి. లలిత మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో స్వచ్ఛత ప్రమాణాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచడంలో ముందుండి పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవా అంశంపై నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి. మాధవి,యువశ్రీ,వి. ఉమా మరియు సీబీసీ కృష్ణ పాల్గొన్నారు.

## అరణియార్ ప్రాజెక్టుపై గట్టి నిఘా ఉంచండి


### ఇరిగేషన్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే

### ఆదిమూలంఅరణియార్ గేట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



పిచ్చాటూరు,అక్టోబర్ 23(శ్రీచక్ర) :భారీ వర్షాలు నేపథ్యంలో అరణియార్ గేట్లపై గట్టిగా ఉంచాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇరిగేషన్ అధికారులకు సూచించారు.గురువారం ఉదయం 10 గంటలకు అరణియా ర్ స్పిల్ వే గేట్లు ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు నీటిమట్టం ప్రస్తుతం 27.8 అడుగులకు చేరిందన్నారు.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 31 అడుగులని, ఈ ఏడాది కూడా పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండడం సంతోషంగా ఉందని, తాను ఎమ్మెల్యే గా ఉన్న ఏడేళ్లు పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండుతుండడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రాజెక్టు దిగువన ఉన్న ఆయకట్టు రైతులు ఈ నీటిని వినియోగించి పంటలు పండించి సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ప్రస్తుతం ఇన్ ఫ్లో 400 క్యూసెక్కులు గా ఉందని, ప్రాజెక్టు నీటి మట్టం 29 అడుగులకు చేరుకోగానే గేట్లు పైకెత్తి అధిక నీటిని బయటకు పంపుతామని, చివరగా జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 31 అడుగులు ఉండేలా చూస్తామని ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు,ఏఈ ధరణీ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి,టీడీపీ నాయకులు రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభంనల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వెల్లడి స్వర్గధామం అభివృద్ధి పనులను పరిశీలించిన వినోద్ కుమార్ రెడ్డి, జలీల్



అహ్మద్‌కోట అక్టోబర్ 23 (శ్రీచక్ర) కోట మండలం శ్యామసుందరపురం కాలనీ చివర చల్లకాలువ నది ఒడ్డున కోట పంచాయతీకి సంబంధించి నూతన హంగులతో అన్ని వసతులతో నిర్మించిన స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక) ఓ సుందరవణం లా ఉందని టిడిపి నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్గధామం ఆవరణంలో స్వర్గధామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను కోట మండల టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,తిరుపతి జిల్లా పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూగత కొంతకాలంగా ప్రారంభానికి సిద్ధమై ఉన్న కోట స్వర్గధామం నవంబర్ మూడవ తేదీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం కాబోతుందని ఈ నేపథ్యంలో స్వర్గధామం లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందన్నారు.స్వర్గధామ అభివృద్ధికి అడిగిన వెంటనే స్థలం దానం చేసిన స్థల దాత కీ.శే అల్లా రెడ్డి శ్యామసుందరరెడ్డి కుమారుడు,కీ.శే అల్లా రెడ్డి రవికుమార్ రెడ్డి కి,విరాళాలు అందించిన దాతలకు దగ్గరుండి స్వర్గధామం ను సుందరవణం వలె తీర్చిదిద్దిన కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.నవంబర్ మూడవ తేదీ స్వర్గధామం ప్రారంభం సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాది భాస్కర్,జమ్మి ప్రసాద్,ఎ.వి సుబ్రహ్మణ్యం, అద్దాలశివకుమార్, దేవారెడ్డి శ్రీతేజ రెడ్డి ఉన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం ఎమ్మెల్యే కందుల

మార్కాపురం,అక్టోబర్ 23: శ్రీ చక్రమార్కాపురం మండల పరిధిలోని చింతకుంట్ల,బడే ఖాన్ పేట గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రత్తి పంటల ను ఎమ్మెల్యేకందులనారాయణరెడ్డి తో కలిసి వ్యవసాయ అధికారులు గురువారం న సందర్శించారు..గత రెండు రోజుల నుండి పడ్డ వర్షానికి పంట పొలాల్లో నీరు నిల్వ ఉండి ప్రత్తి కాయు కూడా నల్లగా మారి గుడ్డి ప్రత్తిగా ఏర్పడుతుంది అని తెలిపారు..ఈ వర్షాలు వల్ల పంట నష్టంఎక్కువఎల్లరిగిందని,అదేవిధంగా వ్యవసాయ అధికారులను అన్ని దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశించారు.అలాగే ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి కి వారికి తెలియజేస్తాననితెలిపారు..సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ రైతులతో మాట్లాడుతూ బాడవ నేలల్లో పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతంగా నీటిని బయటకు పంపించి,తెరప ఇచ్చినప్పుడు పైపాటుగా యూరియా,పొటాషియం లను వెదజల్లడం గానీ చేసుకొని ప్రత్తి కాయలు కుళ్ళు పోకుండ సాఫ్ లాంటి శిలీంద్ర నాశిని మందును పై పాటుగా పిచికారి చేసినట్లయితే కాయలు కుళ్లకుండా కనీసం కొంత భాగంప్రత్తిఅయినతీసుకోగలుగుతారన్నారు..సుమారు మార్కాపురం మండలంలో ప్రాథమికంగా సుమారు 5222 ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లుగా ప్రాథమిక అంచనావేశామనితెలిపారు..ఈరోజు రేపు పడే వర్షాన్ని బట్టి పంట నష్టంపెరగడంగానితగ్గడంగాని జరగవచ్చునన్నారు..ఈ కష్టసమయంలో ప్రతిఒక్కవ్యవసాయశాఖఉద్యోగులు అందుబాటులో ఉండాలని తెలిపారు..ఈ పంట పరిశీలన కార్యక్రమంలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి,ఎ ఈ ఓ సునీల్ నాయక్,స్థానిక వి ఎ ఎ లు, ఎమ్.పి.ఈ ఓ లు పాల్గొన్నారు



## పాముకాటు వల్ల రైతు మృతి

ఎస్.రాయవరం,అక్టోబర్ 23(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా ఏటికొప్పా గ్రామానికి చెందిన తోట రమణ తండ్రి లేట్ అప్పారావు 50 సంవత్సరాలు కాపు కౌలు రైతు గురువారం తన యొక్క పొలంలో కొంతమంది కూలీలతో కలుపు తీయిస్తుండగా ఒక పాము కుట్టడంతో వెంటనే అతన్ని నక్కపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించగా మరణించినట్లుగా అందిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం అయినదని ఎస్ రాయవరం ఎస్సై విబూషన్ రావు తెలిపారు.

## కువైట్ లో తుడా చైర్మన్ కు ఘన స్వాగతం




తిరుపతి, అక్టోబర్ 23(శ్రీచక్ర): కువైట్ లో తెలుగు కళాసమితి,కువైట్ మెగా ఈవెంట్ కు ముఖ్య అతిథిగా రెండు రోజుల పర్యటన నిమిత్తం కువైట్ కు చేరుకున్న తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి కువైట్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా తెలుగు కళాసమితి కువైట్ సభ్యులను,తెలుగుదేశం,జనసేన నాయకులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆప్యాయంగా పలికించారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కువైట్ లో రెండు రోజులు పలు కార్యక్రమాలలో పాల్గొనున్నారు.

## కోటలో జ్యోతి గారి పెద్ద కర్మ కు హాజరైన మెరిగ మురళీధర్



కోట అక్టోబర్ 23(శ్రీ చక్ర): కోట పట్టణంలో పర్టిలైజర్స్ వ్యాపారి రామిరెడ్డి. కోటారెడ్డి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్సీ మేరిగ.మురళీధర్ పరామర్శించారు.ఈ మేరకు కోటారెడ్డి సతీమణి జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె ను గూడూరు రూరల్ మండలం వైయస్సార్ సి పి నాయకుడు రాధాకృష్ణారెడ్డి సోదరి కావడంతో వారి నివాసానికి విచ్చేసి ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ జ్యోతి చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం కోటారెడ్డి,రాధాకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్సీ వెంట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,యరటపల్లి.మధు సూదన్ రెడ్డి,పాపారెడ్డి.శశీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జలమయంగా మారిన సుందరయ్య కాలనీ రోడ్లు



మార్కాపురం అక్టోబర్ 23 శ్రీ చక్రమార్కాపురం పట్టణం లోని సుందరయ్య కాలనీ రోడ్ల పరిస్థితి అస్తావేస్తాం మారింది చినుకు పడితే చిత్తడే ఇటీవలే కురిసిన వర్షానికి రోడ్లు నీటి కుంటలుగా మారాయని కాలనీవాసులు మొక్కలు నాటుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనాఅధికారులు మరియు ఎమ్మెల్యే కందుల జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు

### మార్కాపురం మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త

మార్కాపురం అక్టోబర్ 23 చక్రమార్కాపురం ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 24 వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, శ్రావణి హాస్పిటల్, మార్కాపురం



# స్పోర్ట్స్ న్యూస్

# భారత్ పై ఆస్ట్రేలియా విజయం

**సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా**

**సిరీస్ వశం చేసుకున్న ఆసీస్**

**ఆదుకున్న రోహిత్, అయ్యర్!**

**మరోసారి విఫలమైన కోహ్లి**




ఆస్ట్రేలియా పర్యటనలో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్?లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్?ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో? 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్?ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్? మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్?లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ వ్యాచ్?లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేవ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లి(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోలీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది.ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 దాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు.మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లి, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లి పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

# ఫీల్డింగ్ వైఫల్యాలు పరాజయానికి ప్రధాన కారణం



అడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. కీలక ఆటగాళ్లైన కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్ క్రికెటర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆస్ట్రేలియాకు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్-అవుట్ అవకాశాల వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమైంది. భారత జట్టుకు ఈ పరాజయం, సిరీస్ కోల్పోవడానికి కారణమైన ఆ ఫీల్డింగ్ తప్పిదాలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆస్ట్రేలియా లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ రెడ్డి వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 పరుగులకే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి అవకాశం ఉండేది. అక్షర్ పటేలే కాకుండా, సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న మహ్మద్ సిరాజ్, ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ, దానిని చేజార్చాడు. సిరాజ్ చేసిన ఈ తప్పిదం టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొక సమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్-అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కు మధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ, కేఎల్ రాహుల్ స్ట్రైకర్ ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరో లైఫ్ వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం మూడు క్యాచ్‌లు, ఒక రన్-అవుట్ అవకాశాన్ని చేజార్చింది. ఈ ఫీల్డింగ్ వైఫల్యాల కారణంగానే ఆస్ట్రేలియా లక్ష్యాన్ని ఛేదించి, 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాథ్యూ షార్ట్ (74), చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలి, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఈ ఓటమితో టీమిండియా వన్డే సిరీస్‌ను కోల్పోయింది.

# కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు.మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.




# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లి(802), సచిన్ టెండూల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లిని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లి వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లి వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లి డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లి.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.



# కొత్త చరిత్ర క్రియేట్ చేసిన ప్రతీక రావల్

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత క్రికెట్‌లో ఒక కొత్త చరిత్ర క్రియేట్ చేసింది. యువ ఓపెనర్ ప్రతీక రావల్ న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించింది. ఇది ఆమె వన్డే కెరీర్‌లో రెండో సెంచరీ కాగా, ఈ వరల్డ్ కప్‌లో తొలి సెంచరీ. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన కూడా సెంచరీ చేయడంతో, మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే తొలిసారిగా రికార్డు అయింది. తన సెంచరీతో పాటు, ప్రతీక అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ప్రతీక రావల్ తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. ఢిల్లీకి చెందిన ఈ యంగ్ బ్యాటర్, తన 23వ వన్డే ఇన్నింగ్స్‌లో 120 బంతులు ఎదుర్కొని తన కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో రెండవసారి 50 పరుగుల మార్కును దాటిన ప్రతీక, ఈసారి దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమైంది. ఈ మ్యాచ్‌లో ప్రతీక, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధాన సెంచరీ తర్వాత అవుట్ అయినా, ప్రతీక తన సెంచరీని పూర్తి చేసుకుని జట్టుకు మంచి స్కోరు అందించడంలో కీలకమైంది. ప్రతీక సెంచరీ చేయడంతో భారత క్రికెట్‌లో ఒక అరుదైన రికార్డు నమోదైంది.మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు సెంచరీలు చేయడం ఇది కేవలం మూడవసారి మాత్రమే. కానీ, భారత్ తరపున ఒకే మ్యాచ్‌లో ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే మొదటిసారి. మంధాన, ప్రతీక ఈ అరుదైన ఘనతను సాధించారు.

# శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్




మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ప్రతికా రావల్(134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 122), స్మృతి మంధాన(95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 109) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి 48 ఓవర్లలో 2 వికెట్లకు 329 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(51 బంతుల్లో 10 ఫోర్లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్, సుజీ బేట్స్ చెరో వికెట్ తీసారు. సెమీ ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. 49 బంతుల్లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ సాధించగా.. ప్రతికా రావల్ 75 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకుంది. అనంతరం మరింత ధాటిగా ఆడిన జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా మంధాన భారీ సిక్సర్లతో విరుచుకుపడింది. 88 బంతుల్లో మంధాన శతకం సాధించగా.. ప్రతికా రావల్ 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. తొలి వికెట్‌కు 212 పరుగులు జోడించిన అనంతరం మంధానను సుజీ బేట్స్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన జెమీమా కూడా నిలకడగా ఆడగా.. ప్రతికా రావల్‌ను అమెలియా కేర్ ఔట్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 76 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా చెలరేగింది.




# కంటిచూపు మెరుగుపడాలా..? ఈ ఆహారాలను రోజూ తినండి..!



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని పెద్దలు అంటారు. కళ్లకు అంతటి ప్రాధాన్యత ఉంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. కొన్నేళ్ల క్రితం వృద్ధాప్యంలో మాత్రమే కంటి సమస్యలు వచ్చేవి. కానీ ఇటీవలి కాలంలో చిన్నా పెద్దా అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కంటి చూపు మెరుగ్గా ఉండాలంటే విటమిన్ ఏ ఎంతో అవసరం అని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ ఏ తక్కువ ఉన్నావారికి రే చీకటి వచ్చే ప్రమాదం అధికంగా ఉందని నిపుణులు వివరిస్తున్నారు. కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏ, సీ, ఈ లతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు, క్యారెట్లు, నిమ్మజాతి పండ్లు, పాలకూర, యాపిల్స్, టమాటా వంటి ఆహారాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే కంటి చూపు కోసం చేపలు, అవిసె గింజలు, బాదం, పాల ఉత్పత్తులు, గుడ్లు, లాంటివి కూడా తీసుకుంటూ ఉండాలట. వీటిలోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి చూపును సంరక్షిస్తాయని చెబుతున్నారు. విటమిన్ ఏ తక్కువగా ఉంటే.. దృష్టి సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే నైట్ బ్లైండ్ నెస్ (చీకటిలో సరిగ్గా చూడలేకపోవడం), అంధత్వం వచ్చే ప్రమాదం ఉందట. విటమిన్ ఏ లోపంతో చర్మం పొడిబారడం, చర్మం పొలుసులుగా మారడం లేదా దురదగా ఉండటం లాంటి సమస్యలు వస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. విటమిన్ ఏ లోపం కారణంగా రోగనిరోధక వ్యవస్థ తగ్గిపోవడం, అలాగే విరేచనాలు, తట్టు.. లాంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం అధికంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. " ఇక కంప్యూటర్ పై పని చేసేవాళ్లు తరచూ రెప్పలార్పుతూ ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ప్రతి 20 నిమిషాలకూ చూపును మళ్లించి 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 క్షణాలపాటు చూడాలని నిపుణులు అంటున్నారు. అలాగే కంప్యూటర్ స్క్రీన్ కంటికి కనీసం 20 అంగుళాల దూరంలో ఉండాలట. స్క్రీన్ పైభాగం కళ్లకి కాస్త దిగువన ఉండేలా అమర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# ఈ ఫుడ్స్ తింటే.. థైరాయిడ్ కంట్రోల్‌లో, వీటిని మాత్రం అసలు తొనొద్దు..!!



థైరాయిడ్. ప్రస్తుత కాలంలో అధిక శాత మందిని ఇబ్బంది పెడుతోంది. చిన్నారులు సైతం థైరాయిడ్ సమస్యతో బాధ పడుతున్నారు. ఈ సమస్యకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో పోషకాహార లోపం, వంశ పారంపర్యత ఇందుకు ప్రధాన కారణాలు. అయితే థైరాయిడ్‌లో రెండు రకాలు ఉంటాయి. హైపో, హైపర్ థైరాయిడిజం అని రెండు రకాల థైరాయిడ్ సమస్యలు ఉంటాయి. వీటిల్లో ఏది ఉన్నా సరే డాక్టర్ సూచించిన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే థైరాయిడ్ ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలను మాత్రమే తినాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. థైరాయిడ్ ఉన్నవారు అయోడిన్ ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలా అని చెప్పి అయోడైజ్డ్ సాల్ట్‌ను అధికంగా తినకూడదు. ఉప్పును మోతాదులోనే తినాలి. కోడిగుడ్లు, పెరుగు, చేపలు వంటి ఆహారాలను తింటే మేలు జరుగుతుంది. వీరు సెలీనియం ఉన్న ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బ్రెజిల్ నట్స్ లో సెలీనియం అధికంగా ఉంటుంది. రోజుకు 2 బ్రెజిల్ నట్స్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. కోడిగుడ్లు, పొద్దు తిరుగుడు విత్తనాల్లోనూ సెలీనియం అధికంగా ఉంటుంది. అలాగే జింక్ ఎక్కువగా ఉండే మటన్, చికెన్, గుమ్మడికాయ విత్తనాలు, శనగలు, జీడిపప్పు, పెరుగును తింటే మేలు జరుగుతుంది. థైరాయిడ్ ఉన్నవారు బ్రోకలీ, కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలకు దూరంగా ఉండాలి. లేదంటే సమస్య మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ అధికంగా ఉండే తృణ ధాన్యాలు, పండ్లు, ఇతర కూరగాయలు, పప్పు దినుసులను తినవచ్చు. అదే విధంగా ఆలివ్ ఆయిల్, అవకాడోలు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, అవిసె గింజలు, వాల్ నట్స్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. సోయా ఉత్పత్తులైన టోఫు, సోయా పాలకు దూరంగా ఉండాలి. థైరాయిడ్ ఉన్నవారు సోయా ఉత్పత్తులను అసలు తీసుకోకూడదు. అవి థైరాయిడ్ మందుల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. కేవలం అయోడిన్ ఉన్న ఉప్పునే తినాల్సి ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉంటే కోడిగుడ్డు లోపలి సొన తీసేసి కేవలం తెల్ల సొనను తినవచ్చు. అలాగే నారింజ పండ్లను తింటుండాలి. థైరాయిడ్ ఉన్నవారికి ఇవి మేలు చేస్తాయి. ఐరన్ అధికంగా ఉండే పాలకూరను, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కలిగిన పసుపును కూడా తీసుకోవాలి. టీ, కాఫీ, సోడా, చాకొలెట్ వంటి వాటికి దూరంగా ఉండాలి. బ్లాక్ కాఫీ లేదా బ్లాక్ టీ, గ్రీన్ టీ, హెర్బల్ టీలను సేవించవచ్చు. థైరాయిడ్ ఉన్నవారికి కొందరికి గ్లూటెన్ సెన్సిటివిటీ ఉంటుంది. అలాంటి వారు గోధుమ పిండి తినకూడదు. చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇలా జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.



# చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగొచ్చా? తాగితే జలుబు చేస్తుందా? అనే కదా మీ డౌట్



కొబ్బరి నీళ్లు వేసవిలో మాత్రమే కాదు.. చలికాలంలో కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. శీతాకాలంలో కొబ్బరి నీళ్ల తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం. 1. శీతాకాలంలో దాహం తక్కువగా అనిపించినా, శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే కొబ్బరి నీళ్లను తాగడం బెస్ట్ ఆప్షన్. ఇందులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. అవి జీవక్రియను మెరుగుపరుస్తాయి. చలికాలంలో చర్మం పొడిబారడం, పగుళ్లు రావడం వంటి సమస్యలను తగ్గిస్తాయి. 2. కొబ్బరి నీళ్లలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి కాబట్టి, కూల్ డ్రింక్స్ కు ప్రత్యామ్నాయంగా వీటిని రోజూ తీసుకోవచ్చు. సహజసిద్ధమైన తీపిదనం, పోషకాలను అందిస్తూనే, కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. శీతాకాలంలో ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. 3. కొబ్బరి నీళ్లలో ఉండే బయోయాక్టివ్ ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శీతాకాలంలో సాధారణంగా వచ్చే మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తాయి. వీటిలోని సహజ పీచు పదార్థం ప్రేగు కదలికలను క్రమబద్ధం చేసి, జీర్ణవ్యవస్థను సమర్థవంతంగా పనిచేయిస్తుంది. 4. విటమిన్ సీ, మెగ్నీషియం వంటి యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు కొబ్బరి నీళ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి శీతాకాలపు వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. 5. శీతాకాలంలో చర్మం పొడిబారి, పగుళ్లు వస్తుంటాయి. కొబ్బరి నీళ్లలోని హైడ్రేటింగ్, యాంటీఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని తేమగా, కాంతివంతంగా ఉంచుతాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. పొటాషియం అధికంగా ఉండే కొబ్బరి నీళ్లు సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రిస్తాయి. గుండె ఆరోగ్యానికి ఇది చాలా మంచిది. ప్రత్యేకించి శీతాకాలంలో కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండెపై ఒత్తిడి పడకుండా కాపాడతాయి. 7. కొబ్బరి నీళ్లలోని కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు సహజసిద్ధమైన శక్తిని అందిస్తాయి. శీతాకాలంలో వచ్చే నీరసం, అలసటను తగ్గించి, చురుకుగా ఉండటానికి ఇవి సహాయపడతాయి. ' 8. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటాన్ని నివారించడంలో కొబ్బరి నీళ్లు తోడ్పడతాయి. ఇవి ఆక్సలేట్ వంటి సమ్మేళనాల స్ఫటికీకరణను తగ్గిస్తాయి. చలికాలంలో వీటిని తాగడం వల్ల మూత్రపిండాల పనితీరు మెరుగుపడుతుంది. 9. కొబ్బరి నీళ్లలోని ఆల్కలీన్ స్వభావం శరీరంలోని జూఊ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. శీతాకాలంలో తీసుకునే అధిక పోషక ఆహారాల వల్ల పెరిగే ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇది జీవక్రియను మెరుగుపరచి, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. 10. మెగ్నీషియం, పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కొబ్బరి నీళ్లు కండరాల తిమ్మిర్లు, నొప్పులను తగ్గిస్తాయి. చలికాలంలో శారీరక శ్రమ తక్కువగా ఉండటం, డీహైడ్రేషన్ వల్ల ఈ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి.

# నెలరోజుల పాటు అన్నం తినకుంటే ఏం జరుగుతుంది?




సహజంగా భారతదేశంలో అన్నాన్ని ఇష్టంగా తినే రాష్ట్రాలు ఎక్కువగా ఉన్నాయి. మనదేశంలో చాలావరకు చాలా రాష్ట్రాలలో ప్రధాన ఆహారం అన్నమే. అయితే అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ఇది మన శరీరానికి కావలసిన త్వరిత శక్తిని, సంతృప్తి భావనను కలుగజేస్తుంది. అన్నం తినకుంటే నెలరోజుల్లో ఏం జరుగుతుంది ఇటీవల కాలంలో ఊబకాయుల సంఖ్య పెరుగుతుండడం, అన్నం తినడం వల్ల ఇతరత్రా అనారోగ్య సమస్యలు వస్తూ ఉండడం, డయాబెటిస్ వంటివి కంట్రోల్లోకి రాకపోవడం వంటి కారణాలు వెరసి అన్నానికి బదులుగా జొన్న రొట్టె, చపాతి, లేదా తృణధాన్యాలతో చేసిన ఆహారాన్ని తినాలని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక నెలరోజుల పాటు అన్నం తినకపోతే అసలు మనమే శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం తెలుసుకు ఒదాం.నెల రోజులు అన్నం తినకుంటే మేలు జరుగుతుందానెలరోజుల పాటు అన్నం తినకుండా ఉంటే శరీరానికి పూర్తిగా మేలు జరుగుతుంది అని చెప్పలేం. ఎందుకంటే అన్నం లో పోషకాలు తప్పనిసరిగా ఉంటాయి. శరీరానికి కావలసిన కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. శరీరానికి కార్బోహైడ్రేట్స్ కూడా అవసరం కాబట్టి అన్నం తినకపోతే శరీరానికి పూర్తిగా మేలు జరుగుతుంది అని చెప్పలేము. అయితే నెలరోజులు అన్నం తినకపోతే బరువు తగ్గే అవకాశం ఉంటుంది.అన్నం తినకుంటే బరువుకు చెక్, బ్లడ్ షుగర్ కంట్రోల్‌అన్నంలో కేలరీలు ఎక్కువగా ఉండడంవల్ల అన్నాన్ని తినకుండా మానుకున్నప్పుడు క్యాలరీలు తగ్గి బరువు తగ్గుతారు. అన్నాన్ని ఒక నెలరోజుల పాటు తినకుండా ఉంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండే అవకాశం ఉంటుంది. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అన్నం మానేస్తే బ్లడ్ షుగర్ కంట్రోల్లో ఉంటుంది.అన్నం తినకుంటే ఈ సమస్య కూడానెల రోజులపాటు అన్నం తినకపోతే మన శరీరంలో శక్తి క్షీణిస్తుంది. నీరసంగా అనిపిస్తుంది. ఎందుకంటే మనకు శక్తి రావాలంటే కార్బోహైడ్రేట్లు ప్రధాన వనరు. అటువంటి కార్బోహైడ్రేట్లను తీసుకోకపోతే నీరసించి పోవడం ఖాయం. అన్నం మానేస్తే మన శరీరానికి కావలసిన తగినంత పోషకాలు అందకపోవచ్చు. దీనికి బదులుగా అన్నం నుండి వచ్చే క్యాలరీలను భర్తీ చేసే ఇతర ధాన్యాలను, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకుంటే చాలా మంచిది.దానిమ్మ పండు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!అన్నానికి బదులుగా ఇవి తినండిఅన్నం పూర్తిగా మానేయడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. కనుక నెలరోజుల పాటు అన్నం మానేయాలి అనుకునేవారు అన్నానికి బదులుగా తృణధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పప్పులు వంటివి తినాలి. అవి మీ శరీరానికి అవసరమైన పోషకాలను కచ్చితంగా అందిస్తాయి.

# రోజు చపాతీలు తింటున్నారా? ఏం జరుగుతుందో తెలుసా..!!

చపాతీలు చాలా మంది ఇష్టపడతారు. రాత్రి సమయంలో భోజనం మానేసి చపాతీ తినేవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. దీని ద్వారా బరువు నియంత్రణతో పాటుగా ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. అయితే, రోజూ చపాతీలు తినటం ఆరోగ్యరమేనా అనే చర్చ ఈ మధ్య కాలంలో ఎక్కువగా వినిపిస్తుంది. దీంతో.. చపాతీలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. ఎవరికి సమస్యలు వస్తాయనే అంశం పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. చపాతీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పరిశోధనల ప్రకారం చపాతీలు గుండె ఆరోగ్యానికి ప్రయోజన కరంగా గుర్తించారు. బరువు తగ్గడానికీ చపాతీలు మంచి ఆహారం అని నిపుణులు అంటున్నారు. రోజూ రెండు సాధారణ సైజు చపాతీలను తినడం వల్ల ఇందులో ఉండే అధిక పీచు ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండేలా చేస్తుందని వివరించారు. ఇందులోని పీచు జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కృషి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం, అజీర్తి, గ్యాస్.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలున్న వారు నిపుణుల సలహా మేరకు రోజూ చపాతీని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. చపాతీని పోషకాల సమ్మేళనంగా చెబుతారు.ఇందులో బి, ఇ విటమిన్లతో పాటు క్యాల్షియం, జింక్, కాపర్, అయొడిన్, మాంగనీస్, సిలికాన్, పొటాషియం.. వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి.చపాతీల్లో ఉండే అధిక ఐరన్ స్థాయులు శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయని నిపుణులు వెల్లడించారు. ఫలితంగా రక్తహీనత తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని సూచిస్తున్నారు. చపాతీలో ఉండే సెలీనియం క్యాన్సర్ కారకాలు శరీరంపై దాడి చేయకుండా కాపాడుతాయని వివరించారు. కాగా, చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల శరీరంలో అనవసర కొవ్వులు చేరతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముడిగోధుమలు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. గోధుమపిండికి రాగి, సోయాబీన్, చిరుధాన్యాలతో చేసిన పిండిని కూడా



కలుపుకొని చపాతీ తయారుచేసుకోవచ్చని చెబుతున్నారు. లేదంటే బయట దొరికే మల్టీగ్రెయిన్ పిండిని వాడుకోవాలని సూచిస్తున్నారు. కాగా, చపాతీలను పరిమితంగా తీసుకున్న వరకు సమస్య ఉండదని.. దాటితే మాత్రం సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.



# ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది?

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి ఏళ్లకు ఏళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. ఏడు సంవత్సరాల్లో జాన్వీ కపూర్ నటించిన చాలా సినిమాలు హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో జాన్వీ కపూర్ పాత్రల గురించి మాట్లాడుకోవడం మనం చూశాం. కానీ ఆయా సినిమాలు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రం మనం చూడలేక పోయాం. ఆమె కేవలం గ్లామర్ వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటుంది. నెపో కిడ్ కావడం వల్ల కూడా కొన్ని సినిమా ఆఫర్లు ఆమె తలుపు తడుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్‌లో ఆమెపై ఆసక్తి తగ్గింది. పెద్ద సినిమాల్లో ఆమెకు కనీసం ఆఫర్లు రావడం లేదు, చిన్నా చితక సినిమా ఆఫర్లు మాత్రమే ఆమె తలుపు తడుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆమె ఈ మధ్య కాలంలో జాన్వీ కపూర్ హిందీ సినిమాలకు కమిట్ కాలేదని అంటున్నారు. జాన్వీ కపూర్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ కెరీర్ ఆరంభం నుంచి జాన్వీ కపూర్ సినిమాలు సెట్స్ పై ఉండగానే కొత్త సినిమాలను చేయడం పనిగా పెట్టుకుంది. కానీ జాన్వీ కపూర్ ఇప్పుడు మాత్రం ఒక్క సినిమాకు సైన్ చేయలేదు.



ప్రస్తుతం ఆమె చేస్తున్న తెలుగు సినిమా పెద్ది మాత్రమే సెట్స్ పై ఉంది. అది కాకుండా అల్లు అర్జున్ – అట్లీ కాంబో మూవీలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందని అంటున్నారు. ఆ సినిమాపై అధికారిక ప్రకటన రాలేదు. అది కాకుండా మరే సినిమా గురించి ప్రచారం లేదు, ప్రకటన లేదు. అందుకే జాన్వీ కపూర్ గురించి సోషల్ మీడియాలో ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నెట్టింట ఆమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి, కానీ ఆమె సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోవడం విచారకం. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్ కెరీర్ నిలబడాలి అంటే ఒక సాలిడ్ సక్సెస్ అవసరం ఖచ్చితంగా ఉంది.రామ్ చరణ్ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ ఈ ఏడాది జాన్వీ కపూర్ నటించిన మూడు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటగా హోమ్ బౌండ్ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా చాలా నమ్మకంతో పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ వచ్చింది. పరమ్ సుందరి సినిమాలో జాన్వీ కపూర్ అందంతో పాటు, సినిమా ప్రమోషన్ సమయంలో విడుదల చేసిన వీడియోల కారణంగా అంచనాలు పెరిగాయి. కానీ సినిమా అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయింది. సినిమా కోసం జాన్వీ చేసిన రెయిన్ డాన్స్ బూడిదలో పోసిన పన్నీరు అయింది. పరమ్ సుందరి ఒక పక్కా కమర్షియల్ రొమాంటిక్ మూవీ అని అంతా నమ్మకంగా ఉన్నారు. కానీ సినిమా విషయంలో అందరి అంచనాలు తారు మారు అయ్యాయి. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది ఇక ఈ ఏడాది చివరగా సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మినిమం వసూళ్లు రాబట్టలేకపోయింది. తులసీ కుమారి పాత్రలో జాన్వీ కపూర్ చాలా అందంగా కనిపించింది. కానీ ఆమెకు సినిమా కమర్షియల్ బ్రేక్‌ను తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో ఏకంగా మూడు ఫ్లాప్స్ తో హ్యాట్రిక్ పద్ద జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలకు బ్రేక్ తీసుకోవాలని భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కమిట్ అయిన రెండు సినిమాలను సైతం ఆమె అగ్రిమెంట్ చేసుకోకుండా క్యాన్సల్ చేసిందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ సినీ కెరీర్‌ను బోనీ కపూర్ సెట్ చేసేందుకు రెడీ అవుతున్నాడని, అందుకోసం బోనీ కపూర్ స్వయంగా కథలు వింటున్నాడని అంటున్నారు. బోనీ కపూర్ నిర్మాణంలో జాన్వీ కపూర్ సినిమా ఉండే అవకాశం ఉంది. అది వచ్చే ఏడాదిలో వస్తుందా లేదా అని తెలియాల్సి ఉంది. 2026 లో జాన్వీ కపూర్ పెద్దితో కాకుండా మరే సినిమాతో రాకపోవచ్చు అని ఆమె సన్నిహితులు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. ఈసారి హిందీలో వస్తే జాన్వీ కపూర్ గట్టిగా రావాలని ప్రయత్నాలు చేస్తుందట. ఆమె ప్రయత్నాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# బిగ్ బాస్ హౌస్ నుంచి ఆమె ఎగ్జిట్.. రీజన్ ఏంటి..?



: బిగ్ బాస్ సీజన్ 9లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన అయేషా హౌస్ నుంచి బయటకు వెళ్తుందన్న టాక్ బయటకు వచ్చింది. సీజన్ 9 ఫైర్ స్టోర్మ్ గా వచ్చిన ఆరుగురు వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్స్ లో అయేషా చాలా ఎనర్జిటిక్ గా కనిపించింది. వచ్చీ రాగానే ఆమె హౌస్ లో మిగతా కంటెస్టెంట్స్ లా సేఫ్ ఆట ఆడకుండా పాత కంటెస్టెంట్స్ ని టార్గెట్ చేస్తూ ఆమె ఆడుతూ వచ్చింది. రెండు వారాల ఆటలోనే అయేషా ఎలాంటిది.. ఎలా ఆడుతుంది అన్న విషయం క్లారిటీ వచ్చింది. అయేషా హౌస్ నుంచి బయటకు.. బిగ్ బాస్ సీజన్ 9లో అయేషా ఇప్పుడిప్పుడే ఆట మీద తన పట్టు సాధిస్తుందని తెలుస్తుంది. ఐతే ప్రస్తుతం హౌస్ లో దొంగల టాస్క్ నడుస్తుంది. అందులో కూడా ఆమె యాక్టివ్ గానే కనిపించింది. ఐతే లేటెస్ట్ గా అయేషా హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుంది అన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదేంటి ఈ వారం నామినేషన్స్ లో కూడా ఆమె లేదు కదా అలాంటిది ఆమె ఎందుకు హౌస్ నుంచి ఎగ్జిట్ అవుతుంది అంటే.. ఏదో హెల్త్ ఇష్యూ వల్ల ఆమె బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుందని అంటున్నారు.బిగ్ బాస్ సీజన్ 9 తెలుగులోనే కాదు బిగ్ బాస్ సీజన్ 6 తమిళ్ లో అయేషా 9 వారాల పాటు హౌస్ లో ఉంది. హౌస్ లో తన ఆట, మాట తీరుతో అదరగొట్టేసింది. తెలుగు, తమిళ సీరియల్స్ తో పాపులర్ అయిన అయేషా తెలుగు బిగ్ బాస్ సీజన్ 9 లో వైల్డ్ కార్డ్ గా వచ్చి ఇంప్రెస్ చేస్తుంది. వచ్చీరాగానే తనూజ బాండింగ్ గురించి ఆమెను నామినేట్ చేస్తూ ఎటాక్ చేసింది. ఇక ఈ వారం రీతు చౌదరిని నామినేట్ చేసి తన పాయింట్స్ ని చెప్పింది. హెల్త్ ఇష్యూ వల్ల హౌస్ నుంచి బయటకు. ఐతే అయేషా బిగ్ బాస్ సీజన్ 9 నుంచి హెల్త్ ప్రాబ్లెం వల్ల బయటకు వచ్చేస్తుందని అంటున్నారు. ఐతే ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో త్వరలో తెలుస్తుంది. అయేషా ఈసారి సీజన్ 9లో చివరి దాకా ఉంటానని హోస్ట్ నాగార్జున దగ్గర చెప్పి వచ్చింది. అలాంటి ఆమె హౌస్ నుంచి హెల్త్ ఇష్యూ వల్ల ఎగ్జిట్ అవ్వడం కచ్చితంగా అందరికీ షాక్ ఇస్తుందని చెప్పొచ్చు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 లో కంటెస్టెంట్ గా ఉన్న అయేషా ఒకవేళ హౌస్ నుంచి హెల్త్ చెకప్ కోసం బయటకు వచ్చేస్తే తిరిగి మళ్లీ హౌస్ లోకి వెళ్తుందా లేదా పూర్తిగా ఈ సీజన్ కి గుడ్ బై చెప్పేస్తుందా అన్నది కూడా తెలియాల్సి ఉంది.

# మెగాస్టార్ ని 'మై బాస్' అంటూ హీటెక్కించిన వెంకీ!

మెగాస్టార్ చిరంజీవి-విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడానికి రెడీ అయిన సంగతి తెలిసిందే. 'మన శంకర వరప్రసాద్ గారు' అంటూ చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం ఇద్దర్నీ తొలిసారి కలుపుతుంది. ఐదు దాబ్దాల ప్రయా ణంలో చిరంజీవి-వెంకటేష్ ఎన్నో సినిమాలు వేర్వేరుగా చేసారు. కానీ ఏనాడు కలిసి పని చేయలేదు. ఎవరికి వారుగా చిత్ర పరిశ్రమలో కొనసాగి తమకంటూ ఓ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుని ప్రయాణాలు మందుకు సాగించారు. తాజాగా మారిన ట్రెండ్ లో సీనియర్లు సైతం మేము కూడా అంటూ కలిసి ప్రయాణం చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో 'మన శంకర వరప్రసాద్' లో విక్టరీ కీలక భాగస్వామిగా మారారు. సినిమాలో వెంకీ ఓ కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇందులో చిరంజీవి-వెంకీ మధ్య బోలెడన్ని కాంబినేషన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం కాబట్టి చిరు-వెంకీ మధ్య కామెడీ ట్రాక్ ఏ రేంజ్లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు కామెడీ టైమింగ్ ఉన్న నటులు. ప్రత్యేకించి వెంకీ కామెడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. ఆయనకు చిరు కూడా తోడవుతున్న నేపథ్యంలో ఆ కామెడీ పీక్స్ లో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. తాజాగా వెంకీ సెట్స్ కు వెళ్తోన్న నేపథ్యంలో చిత్ర బృందం వెంకీని గ్రాండ్ గా ఆన్ సెట్స్ కు ఆహ్వానించారు. తాజాగా వెంకీ ఎంట్రీకి సంబంధించిన వీడియో ఒకటి ఆప్యాయంగా పలకరించగా ఆయన ప్రేమను చూసిన వెంకీ ఫిదా అయ్యారు. 'చిరు సార్..మై బాస్' అంటూ అంతే ప్రేమాభిమానాన్ని వెంకీ చాటుకున్నారు.





# అందుకే ఆ క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశా

కొన్ని సినిమాలు హిట్టైనా, వాటిలో ఉండే పాత్రలు, డైరెక్టర్ ఆ పాత్రల్ని డిజైన్ చేసిన తీరుకి ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్సే వస్తుంది. అయితే డైరెక్టర్ ఒక క్యారెక్టర్ ను డిజైన్ చేసేటప్పుడు ఎంతో ముందుచూపుతో ఆలోచిస్తారు. సినిమా రిలీజ్ తర్వాత ఆ క్యారెక్టర్ వల్ల సినిమాకు ఎలాంటి నష్టం జరగకూడదని అనుకునే ఏ డైరెక్టర్ అయినా క్యారెక్టర్లను రాసుకుంటారు. తాను కూడా అదే చేశానంటున్నారు డ్యూడ్ డైరెక్టర్ కీర్తీశ్వరన్. ంశ్రీబనీ ఖీవజీట – ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది? వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ గత వారం దీపావళి సందర్భంగా నాలుగు సినిమాలు రిలీజైతే అందులో డ్యూడ్ మూవీ విన్నర్ గా నిలిచింది. లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలతో తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్యూడ్ లో ప్రేమలు బ్యూటీ మమిత బైజు హీరోయిన్ గా నటించారు. ఈ సినిమా రూ.100 కోట్ల కలెక్షన్లను దాటింది. ఈ మూవీతో ప్రదీప్ వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ ను అందుకున్నట్టు అయింది. ం మమిత పాత్రను విబేధిస్తున్న ఆడియన్స్ రీసెంట్ గా ఓ సందర్భంలో డైరెక్టర్ కీర్తీశ్వరన్ మాట్లాడుతూ డ్యూడ్ మూవీలో మమిత చేసిన క్యారెక్టర్ గురించి మాట్లాడారు. మూవీలో మమిత కుంధన అనే పాత్రలో కనిపించగా, ఆ క్యారెక్టర్ ను ఆడియన్స్ విబేధిస్తున్నారనేది నిజమేనని చెప్పారు. అయితే తాను ఆ క్యారెక్టర్ ను ఎందుకలా డిజైన్ చేయాల్సి వచ్చిందో కూడా డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు. ఐడియల్ గర్ల్ గా చూపించాలనుకోలేదు డ్యూడ్ లో తాను మమిత క్యారెక్టర్ ను రాస్తున్నప్పుడు తాను ఆమెను ఒక ఆదర్శవంతమైన అమ్మాయిగా చూపించాలనుకోలేదని, అలా అని ఆమెను నెగిటివ్ యాంగిల్ లో చూపించాలని కూడా అనుకోలేదని, బయట ప్రపంచంలో మనం రెగ్యులర్ గా కలిసే అమ్మాయిల లాగానే చూపించాలనుకున్నానని, అలా కాకుండా మమితను ఓ ఐడియల్ గర్ల్ గా చూపిస్తే రియలిస్టిక్ గా అనిపించదనే కారణంతోనే, ఆ క్యారెక్టర్ ను చాలా సహజంగా ఉండేలా.. కొంచెం స్వీట్ గా, కేరింగ్ గా, సానుభూతితో ఉంటూనే కొంచెం డేంజరస్ గా ఉండేలా డిజైన్ చేసినట్టు చెప్పారు. సినిమాలో మిగిలిన పాత్రలు ఎలా ఉన్నా హీరో హీరోయిన్ల క్యారెక్టర్లు రియలిస్టిక్ గా ఉండటం ముఖ్యమని భావించే తాను మమిత క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశానని కీర్తీశ్వరన్ చెప్పారు. ఆయన మాటలు విన్నాక అందరూ అతని ముందుచూపుని మెచ్చుకుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలో శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**